# హరిజనలక్ష్మి

శ్రీ ఆర్. జనాబాయినాయుడు గారు

వెంకన్న, గుడిసెలో మూల్గుతూ అబ్బా! నాచేతగాదమ్మా! తల్లీ! లక్ష్మీ! నిన్ను నేను ఒంటరిగా విడిచి పోవలెనమ్మా! నా తరువాత నీగతి యెట్లానమ్మా అంటూ ఒక అమావాస్యరాత్రి గాఢనిద్రలో వున్న తనప్రియమైనబిడ్డను దగ్గరకిలాక్కుంటూ గొణుగుచుండెను. పాపం!! లక్ష్మికి యేమీ తెలియదు. మంచినిద్ర. వెంకన్న ఒక పొలముకాపు. తనభార్య మల్లమ్మ చనిపోయి ఆరునెలలు. అదేవిచారము. పొలము పనితానే చూడవలయును. తానేవండుకొని తినవలయును. విశ్రాంతిలేక యింతపనిచేసినా తన ఆత్మకు శాంతిలేదు. చాలా కష్టముగా ఆరునెలలుగడిపి, ఇకయీ ప్రపంచ జీవితము చాలుననుకొని రాత్రి 12 గంటల సమయమున తన శరీరమును విడిచి విశ్రాంతి కొరకు పరలోకమునకు వెళ్లెను.

పాపము లక్ష్మి తెల్లవారి లేచి చూచుసరికి వెంకన్న లేడు. 'అయ్యా! ఓ అయ్యా!' అంటూ ఏడ్చుచూ కూర్చున్నది. ఒకప్రక్క ఆచిన్నప్రాణి ఎవరూ దిక్కులేరు. ఇంకొకప్రక్క తను నిన్నప్రొద్దున తిన్న కబళం. ఆరాత్రి అన్నములేదు. మరి ఆకలిబాధ. లక్ష్మి ఒకటే యేడుపు. ఇదంతాచూచి యిరుగు పొరుగు వారు గుమిగూడి వెంకన్నశవముదహనము చేసినారు. ఆపూట యింటిప్రక్క ఆవిడ లక్ష్మికి ఒకరొట్టె యిచ్చినది. ఆరొట్టితిని లక్ష్మి ఆపూట ఆకలిబాధ తీర్చుకున్నది. ఆరాత్రి ఆపసిది యేడ్చి ఏడుగంటలకే నిద్రపోయింది. కాని అన్నముతినకనే లక్ష్మినిద్రపోయిందని విచారించువారు లేరు. లక్ష్మికి తెల్లవారుఝాము అయిదుగంటలకే మెళకువ వచ్చింది. నాకు యివ్వాళ్ల భోజనము ఎట్లాగనుచు ఆచిన్నదాని మనస్సు తటపటాయించింది. ఇంతలో గుడిలోగంట గణగణ మ్రోగింది. అదివిని 'ఆఁ ఇవ్వాళ్ల సోమవారము. శివాలయములో పూజ' అని ఆబాల మనస్సు అటుపోయింది. తొందరగాలేచి ఒకేపరుగు శివాలయము వంకతీసింది మనలక్ష్మి. పిల్లలు కొందరు గుంపులు గుంపులుగానిలుచొని ఎవరైనా కొబ్బరిముక్కలు పంచిపెట్టెదరేమో యని నిలుచున్నారు. వారిలో మనలక్ష్మి గూడా నిలుచున్నది. ఇంతలో కరణంగారి యిల్లాలు భాగీరథి పూజాద్రవ్యములను తీసుకొని దాసీదానిని వెంటబెట్టుకొని దేవాలయములోనికి పోయింది.

సుశీలగూడా ఒక ఉత్తమ యిల్లాలు. ఆమెగూడా పూజకొరకు దేవాలయములోనికి వచ్చింది. ఆమె తనుకొట్టిన, కొబ్బరిముక్కలు పంచుకుంటూ పోసాగెను. అదిచూచి మనలక్ష్మి ఆమెవద్దకు పరుగెత్తుచుండెను. ఆతొందరలో తనచెయ్యి భాగీరథి పైటకు తాకెను. ఇంతలో భాగీరథి మండిపడి 'పాపీ! చండాలీ నన్ను తాకినావు. నన్ను మైల పడేసినా' వంటూ, 'తనదాసీదానితో' 'దానినెత్తిన మోదవే' అని ఒక ఉత్తరువు జారీ చేసెను. అంతేచాలని ఆదాసీది తనపూజకుతెచ్చిన కొబ్బరికాయ లక్ష్మినెత్తిమీదనే కొట్టెను. లక్ష్మితల పగిలి రక్తముకారుచుండెను. లక్ష్మితల ఒకచేతితో పట్టుకొని 'మహాదేవా!' అంటూ ఒకమూలగూర్చొని ఒరుగుచుండెను. అదిచూచి సుశీల లక్ష్మివద్దకు పరుగెత్తినది. 'ఆహా! ఎంత అన్యాయము? ఎంతపాపము! అంతా రక్తము' అంటూ లక్ష్మితల ఒకచేతితో పట్టుకొని సంగతితెలుసుకొనెను. తనకుచాలా విచారము వేసెను. వెంటనే లక్ష్మిని తనయింటికి తీసుకొనిపోయెను. సుశీలయింట్లో పెద్దలెవరూ లేరు. సుశీల, ఆమెభర్తసుందర్ మాత్రమే ఉన్నారు. ఆమెయీకథంతా సుందర్‌తో చెప్పెను. 'అదివిని సుందర్ సుశీలా! మరేమనుకున్నావు! ఈ అంటరాని తనముతో మనసంతానాన్ని మనమే బాధపెట్టుచున్నాము. అయినను మనమిద్దర మీవిషయములో తప్పకుండా కంకణము గట్టుకొందము' అన్నాడు. అదివిని సుశీల 'మీరు నాకు సహాయము చేసిన నేను లక్ష్మినే ఉదాహరణముగా ప్రపంచమునకు చాటెదను.' అనెను. సరేసరే ననుకున్నారు.

మరుసటిదినము లక్ష్మిని బడికి పంపినారు. లక్ష్మిగూడా చాలా శ్రద్ధగా చదువుచున్నది. ఒక్క సంవత్సరం గూడా తప్పకుండా పరీక్షలలో నెగ్గుతూ వచ్చింది. మెట్రిక్యులేషన్ పరీక్ష నిచ్చింది. అప్పు

కిప్పుడు పదహారేండ్ల వయస్సు. యవ్వనము తొంగిచూచుచున్నది. లక్ష్మి చాలా అందమైనపిల్ల. ఆరోజు పరీక్షాఫలితాలు. సుందర్ పేపరు బట్టుకొని మహావేగముగా వచ్చి, సుశీలా! చూచావా! లక్ష్మి మొదటి తరగతిలో నెగ్గిందన్నాడు. అదివిని సుశీల నామనస్సుకుతోచినట్లు మనలక్ష్మి చదువుతుంది. అని ఆపుణ్యదంపతులు లక్ష్మిని పిలిచిరి. లక్ష్మి చెట్లకు నీరుపోయుచున్నది. సుశీలపిలువగానే పరుగెత్తుకుంటూ వచ్చింది. సుశీల లక్ష్మికి పరీక్షా ఫలితములసంగతి చెప్పెను. అదివినిలక్ష్మి ఆనందించెను. సుశీల లక్ష్మితో ఇకనీవు పెళ్లి చేసుకో. మంచిసంబంధము చూచెదను. అని అన్నది. అదివినిలక్ష్మి అమ్మా! నాకు పెళ్లివద్దు. నేనింకా చదివెదను, మరినేను కొద్దో గొప్పో సేవచేసెదను. అనెను. అదివిని సుశీల సంతోషించి చదువుకొమ్మనెను. తరువాత యేడు సంవత్సరములకు లక్ష్మి లేడీ డాక్టరయ్యెను. గ్రామస్థులంతా లక్ష్మిమందే వాడేవారు. దైవకటాక్షముచేత మనభాగీరథికి కూడా గడువు జ్వరమువచ్చెను. గ్రామస్థులంతా లక్ష్మిమంచి మందుయిస్తుందని సూచించిరి. అదివిని కరణంగారు లక్ష్మినితనయింటికి పిలపించి భాగీరథిని చూపెను. ఆమెను లక్ష్మి బహు జాగ్రత్తగా పరీక్షించి మంచిమందు యిచ్చితొందరలోనే ఆమెజబ్బు కుదిర్చెను. తరువాత లక్ష్మిని భాగీరథి ఒకరోజున సాయంత్రము ఫలాహారమునకు తనయింటి కాహ్వానించెను. లక్ష్మితోపాటు తనముఖ్యస్నేహితులను గూడాపిలిచెను. సాయంత్రమునకందరూ వచ్చిరి, లక్ష్మితలమీద కొబ్బరికాయ కొట్టినదాసీది ఫలాహారము తెచ్చి పెట్టుచుండెను. సకాలమునకందరును వచ్చిరి అందరితోపాటు మనలక్ష్మిగూడా వచ్చెను. అందరినీ భాగీరథి టేబులువద్దకు పిలుచునిపోయి కూర్చొబెట్టెను.

లక్ష్మిమాత్రము దూరముగా నిలుచుండెను. అదిచూచి భాగీరథి అదియేమిటి? మీరు కూర్చోరెందుకు? అన్నది. అదివిని లక్ష్మి మీతో నేనెట్లుకూర్చోనమ్మా! నేనెవరనుకున్నారు? ఆరోజు శివాలయములో మిమ్ములను తాకినలక్ష్మిని అనెను. అదివిని భాగీరథి తానుచేసిన పనికి మిగుల సిగ్గుపడి లక్ష్మిని క్షమార్పణ కోరెను. దానికి ప్రతిఫలముగా రాష్ట్రపిత గాంధీమహాత్ముడు హరిజన సేవచేసిన విషయమును, హరిజనులకొరకు అయనచేసిన ఉపవాసములు - హరిజన దేవాలయ ప్రవేశమును గూర్చి విపులముగా లక్ష్మి భాగీరథికి తెలిపెను. అప్పటినుండి భాగీరథి మహాత్ముని పటమునకు రోజూ ప్రణామము చేయుచుండెను. హరిజనుల యెడల తానుచేసిన ద్రోహమును, సుశీలచేసినమేలును మనస్సులో తర్కించుకొనుచుండెను. కావున ప్రతిస్త్రీ తానుచేయు ప్రతిపనికి ముందుఫలితమును యోచనచేయవలయును.

ఆగిపోయిన బహిష్టులు (TABLETS)

కుమారి (మాత్రలు) ఆగిపోయిన బహిష్టులను సక్రమంచేయును. ముమ్ముందు అలాంటి ఇబ్బంది రాకుండా చేయును. త్వరితకాలంలో నిరపాయకరమైన ఫలితాలనిచ్చును. వేలమంది సంతృప్తులైరి.

సమస్తవ్యాధులకు మాత్రల వెల రు. 3-0-0.

మొండివ్యాధులకు ప్రత్యేకమైన మందు వెల రు. 5-0-0

నివారణకాక జీర్ణించియుండు వ్యాధులకు మందు వెల రు.8-0-0 (వి.పి. 12 అణాలు అదనం.)

Mrs. P. DEVEE F·D·S. (G·L.)

Tollygunge :: CALCUTTA.

*Stockists:—*

హరీ & సన్సు, 93, చైనాబజారు రోడ్డు, మదరాసు.